# కాళేశ్వరంలో నీళ్లు నింపే ప్రసక్తే లేదు

- ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చేవరకు ఇదే విధానం అమలు చేస్తాం
- కాళేశ్వరం నిర్మాణం తప్పుడు నిర్ణయం
- ప్రాణహిత చేవెళ్ల గానే ముందుకెళ్తే బాగుండేది
- నేషనల్ డ్యాం సేఫ్టీకి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు
- వాళ్లు ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే చర్యలు
- ఏడాదిలో ఆ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- ఇరిగేషన్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చేంతవరకు కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు నింపే ప్రసక్తే లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం శాసనసభలో ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రవేశపెట్టిన శ్వేతపత్రంపై చర్చ అనంతరం ఆయన సమాధానమిచ్చారు. తమ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును తప్పుడు నిర్ణయంగా భావిస్తున్నదని, ప్రాణహిత చేవెళ్ల మాదిరిగానే ముందుకు వెళితే బాగుండేదని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన డ్యామేజీ చాలా పెద్దదని తెలిపారు. దీనిపై తొందరపాటు చర్యలు తీసుకోదల్చుకోలేదని చెప్పారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి అప్పగించనున్నట్టు ప్రకటించారు. వాళ్లు ఇచ్చే నివేదిక ఆధారంగా భవిష్యత్తులో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును తిరిగి రైతులకు ఏ విధంగా ఉపయోగపడేలా చేయాలో చర్చించి ముందుకెళ్తామని తెలిపారు. కాళేశ్వరంపై కాగ్ ఇచ్చిన రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేలా తమ ప్రభుత్వం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించబోమని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరితే కేంద్రం ఇవ్వలేమని చెప్పినట్టు పేర్కొన్నారు. అయితే 60 శాతం ఫండింగ్ చేస్తామని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హామీ ఇచ్చారని తెలిపారు.

### పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు

నిర్మాణంలో ఉన్న పలు ప్రాజెక్టులను ఈ ఏడాది పూర్తిచేసి 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీళ్లు ఇస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ టన్నెల్, డిండి, కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కొడంగల్ – నారాయణపేట్ లిఫ్ట్, చిన్న కాళేశ్వరం, ఎలిమినేటి మాధవరెడ్డి ఎస్ఎల్‌బీసీ, శ్రీపాద ఎల్లెంపల్లి ప్రాజెక్టు, ఇందిరమ్మ వరద కాల్వ, మిడ్ మానేరు, కొమ్రంభీం, దేవాదుల, గౌరవెల్లి రిజర్వాయర్ ప్రాజెక్టులను ఫాస్ట్ ట్రాక్‌లో పూర్తిచేసి ఈ సంవత్సరంలోనే 7 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును అందుబాటులోకి తీసుకొచ్చే ప్రణాళికతో ముదుకెళ్తున్నట్టు వివరించారు.

### కృష్ణాలో మన వాటా 555 టీఎంసీలు

కృష్ణాజలాల్లో అన్యాయం జరిగిందనే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలైందని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గుర్తుచేశారు. పోతిరెడ్డిపాడు ద్వారా శ్రీశైలం నీళ్లను పెన్నా బేసిన్‌లోని రాయలసీమకు తరలించుకుపోతున్నారనే అప్పుడున్న పది జిల్లాలు ఒక్కటై కొట్లాడాయని పేర్కొన్నారు. కృష్ణా బేసిన్‌లో తెలంగాణకు 68.50శాతం పరీవాహక ప్రాంతం ఉందని, దీని ప్రకారం మనకు 555 టీఎంసీల నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఏపీ పరీవాహక ప్రాంతం 31 శాతమే కావడంతో ఆ రాష్ట్రానికి 256 టీఎంసీలు మాత్రమే దక్కాల్సి ఉందని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్న మంత్రి.. గడిచిన ఐదేండ్లల్లో కన్నెపల్లి, అన్నారం, సుందిళ్ల నుంచి 162 టీఎంసీల నీటిని లిఫ్ట్‌చేశారని వివరించారు.

## ప్రాజెక్టుని బాగుచేయడంపై తొందరపడబోం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టును బాగు చేయడంపై తమ ప్రభుత్వం తొందరపడదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన శాసనసభలో మాట్లాడు తూ రీడిజైన్ల కారణంగానే ఈ పరిస్థితి ఏ ర్పడిందని చెప్పారు. ఒకప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టును దేవాలయంగా సంబోధించిన కేసీఆర్.. నల్లగొండ సభలో 'మేడిగడ్డకు పోయా రా.. బొందలగడ్డకు పోయా రా?' అనడం ఏమిటన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టునుతొందరగా నిర్మించాలనే ఆత్రుత తప్పు.. నాణ్యతను పట్టించుకోలేదన్నారు. కాళేశ్వరం నుంచి ప్రస్తుతం నీళ్లు ఎత్తిపోయడం సాధ్యం కాదని చెప్పారు.




## కాళేశ్వరం తెలంగాణకు కళంకం

- అది తెలంగాణకు వరప్రదాయిని కాదు
- మేడిగడ్డలో బరాజ్ వద్దన్నా వినలేదు
- ఇంజినీర్ల కమిటీ నివేదికను తొక్కిపెట్టారు
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని కాదని, తెలంగాణకు ఒక కళంకంగా మిగిలిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తమ్మిడిహెట్టి బరాజ్‌ను కొనసాగించాలని సూచించినా, మేడిగడ్డ వద్ద బరాజ్ కట్టొద్దని చెప్పినా గత ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. సాగునీటి రంగంపై శనివారం అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం మాట్లాడారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టుకు అడ్డంకులను తొలగించేందుకు ఉమ్మడి రాష్ట్రంలోనే మహారాష్ట్ర సీఎంతో చర్చలు జరిగాయని, 2012లో అంతర్‌రాష్ట్ర బోర్డు, స్టాండింగ్ కమిటీ, కో–ఆర్డినేషన్ కమిటీలు వేశారని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల నాడు మహారాష్ట్రలో ముంపునకు గురయ్యేది 1,850 ఎకరాల పట్టా భూములు మాత్రమేనని చెప్పారు. అది వదిలిపెట్టి మేడిగడ్డ దగ్గర ప్రాజెక్టు నిర్మించాలని నాటి సీఎం కేసీఆర్‌కు ఏ దేవుడు కలలోకి వచ్చి చెప్పారో తెలియదని ఎద్దేవా చేశారు. గోదావరి ప్రాజెక్టులపై ఐదుగురు రిటైర్డ్ ఇంజినీర్లతో నాటి సీఎం కేసీఆర్, హరీశ్‌రావు ఒక కమిటీ వేశారని, ఆ కమిటీ సమగ్రంగా పరిశీలించి 14 పేజీల నివేదిక ఇచ్చిందని చెప్పారు. తమ్మిడిహెట్టి దగ్గరే ప్రాజెక్టు నిర్మించాలని కమిటీ సూచించిందని తెలిపారు. 153 మీటర్ల ఎత్తులో నిర్మించేందుకు మహారాష్ట్రతో చర్చలు జరపాలని, ఒప్పుకోకుంటే చివరికి 150 మీటర్ల ఎత్తుతో నిర్మించాలని సూచించిందని పేర్కొన్నారు. మేడిగడ్డ వద్ద బరాజ్ నిర్మిస్తే నిరుపయోగమని ఆ కమిటీ తేల్చిందని తెలిపారు. ఆ నివేదికను తొక్కిపెట్టి మామా అల్లుళ్లు (కేసీఆర్, హరీశ్‌రావు) కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని విమర్శించారు. వాళ్లిద్దరూ కలిసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు. 'ప్రాజెక్టులు పగిలిపోతుంటే ప్రజలకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి.. సభలో మమ్మల్ని ప్రశ్నిస్తారా?' అని మండిపడ్డారు. ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును ఆపితే నాడు చేవెళ్లలో సబితా ఇంద్రారెడ్డి ధర్నా చేశారని గుర్తుచేశారు. ఆమె ఇప్పుడు హరీశ్‌రావును సమర్థిస్తున్నారని విమర్శించారు. జరిగిన తప్పులకు హరీశ్‌రావు క్షమాపణ చెప్పి... జ్యుడీషియల్ విచారణకు వచ్చినప్పుడు నిజాలు ఒప్పుకోవాలని సూచించారు.

## శాసనసభ నిరవధిక వాయిదా

- అసెంబ్లీలో 8 రోజులపాటు సాగిన సమావేశాలు
- రెండు తీర్మానాలు, మూడు బిల్లులకు ఆమోదం



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): శాసనసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ శనివారం ప్రకటించారు. ఈ నెల 8న ప్రారంభమై 8 రోజుల పాటు కొనసాగాయి. ఈ సమావేశాల్లో రెండు తీర్మానాలు, మూడు బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

### విమర్శలు తిప్పికొట్టాం: శ్రీధర్‌బాబు

ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ శాసనసభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిందని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. శాసన సభ నిరవధికంగా వాయిదా పడిన అనంతరం కమిటీ హాల్‌లో ప్రభుత్వ విప్‌లు ఆదిశ్రీనివాస్, లక్ష్మణ్, బాలు నాయక్‌తో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల హామీ మేరకు సభలో కులగణన తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించామని చెప్పారు. సభలో కాంగ్రెస్ పార్టీ 8.43 గంటలు, బీఆర్ఎస్ 8.41 గంటలు, బీజేపీ 3.48 గంటలు, ఎంఐఎం 5 గంటలు, సీపీఐ 2.55 గంట సమయం కేటాయించాయని వివరించారు. శాసన మండలి ఆరు రోజుల పాటు కొనసాగిందని తెలిపారు. మండలి సమావేశాలు 11.5 గంటల జరుగగా, 9 మంది సభ్యులు చర్చల్లో పాల్గొన్నారని చెప్పారు.

## ఫైనాన్స్ కమిషన్ నివేదికకు ఆమోదం

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ఒకటో ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమిషన్) నివేదికను ప్రభుత్వం ఆమోదించింది. ఫైనాన్స్ కమిషన్ ప్రభుత్వానికి చేసిన 37 సిఫార్సుల్లో 8 ఆర్థికపరమైన అంశాలు కాగా, మిగతా 29 ఆర్థికేతరమైనవిగా గుర్తించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ జారీ చేసింది. అయితే, పన్నుల ఆదాయం నుంచి స్థానిక సంస్థలకు 95 శాతం బదిలీ చేయాలనే అంశాన్ని క్యాబినెట్ తిరస్కరించింది. మరికొన్ని ఇతర అంశాలను ఆమోదించారు.

# విఫల ప్రాజెక్టుగా ముద్రవేసే కుట్ర

- కాళేశ్వరం లేకుండా పంటల ఉత్పత్తి ఎలా పెరిగింది?
- మేడిగడ్డకు రిపేర్ అవకాశం ఉంది.. ఆలస్యం చేయొద్దు
- మరమ్మతుల కోసం ఇంజనీరింగ్ నిపుణుల కమిటీ వేయాలి
- ప్రభుత్వానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచన



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరాన్ని విఫల ప్రాజెక్టుగా ముద్ర వేసే ప్రయత్నం చేయొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. మేడిగడ్డను రిపేర్ చేసేందుకు అవకాశం ఉందని, ఇందుకోసం నిపుణుల కమిటీని వెంటనే నియమించాలని కోరారు. శనివారం ఆయన శాసనసభలో మాట్లాడారు. ఎన్డీఎస్ఏ బృందం వచ్చి రెండు గంటల పాటు ప్రాజెక్టును పరిశీలించి రాజకీయ ప్రేరేపిత స్టేట్‌మెంట్ ఇచ్చారే తప్ప.. ఏమైనా జియో ఫిజికల్ టెస్ట్ చేసి రిపోర్ట్ ఇచ్చారా? అని ప్రశ్నించారు. మిగతా రెండు ప్రాజెక్టుల్లో కూడా ఏదో జరిగిందంటూ విఫల ప్రాజెక్టు కింద చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై నిపుణులు ఎవరైనా నిర్ధారణ చేశారా? అని ప్రశ్నించారు. అధికారంలో మీరు ఉన్నారు కాబట్టి అన్ని నివేదికలు మీకు అనుకూలంగానే వస్తాయని అన్నారు. కాళేశ్వరం గొప్ప ప్రాజెక్టు అనడానికి పండిన పంటలు, పెరిగిన సాగు విస్తీర్ణమే ఉదాహరణ అని స్పష్టం చేశారు. ఎస్సారెస్పీ రెండో దశలో 2018 తర్వాతే నీళ్లు వస్తున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. లోయర్ మానేరు కింద ఉన్న హుజూర్‌నగర్‌కూ నీళ్లు వస్తున్నాయన్నారు. కోదాడ, హుజూర్‌నగర్‌లో 16 లక్షల ఎకరాల స్థిరీకరణ ఎలా జరిగిందో చెప్పాలని ప్రశ్నించారు.

### కేసీఆర్ ఒక్కరే అన్నీ చేయలేదు

కాళేశ్వరం నిర్మాణం కేసీఆర్ ఒక్కరి ఆలోచనే కాదని, ఆయన ఆలోచన చేసి, అనేక మంది అభిప్రాయాలు తీసుకున్నారని పల్లా అన్నారు. ఆయా ఏజెన్సీలు అన్ని అంశాలను పరిశీలిస్తాయని తెలిపారు. సీడబ్ల్యూసీ 50 ఏండ్ల లెక్కల్లో కాళేశ్వరం కిందనున్న మేడిగడ్డలో నీటి లభ్యత ఉంటుందని తేలిందని చెప్పారు. అందుకే అక్కడ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కేసీఆర్ నిర్ణయించినట్టు తెలిపారు. ఎల్అండ్‌టీ చీఫ్ సుబ్రహ్మణ్యం వచ్చినప్పుడు ఆయనతో కేసీఆర్ ఒకే మాట చెప్పారని.. 'మీకున్న పదుల ప్రాజెక్టుల్లో ఇదొకటి కావొచ్చు.. కానీ ఇది తెలంగాణ ప్రజలకు లైఫ్ లైన్, అత్యంత నాణ్యతతో నిర్మాణం ఉండాలి' అని సూచించిన విషయాన్ని పల్లా గుర్తు చేశారు.

### కాల్వలు తవ్వి నీళ్లు ఇవ్వండి: సబితా ఇంద్రారెడ్డి



పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి రిజర్వాయర్ల నిర్మాణం పూర్తయిందని, ఇప్పుడు తొందరగా కాల్వలు తవ్వి సాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆమె అసెంబ్లీలో మాట్లాడారు. తనను సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి చేవెళ్ల చెల్లెమ్మ అని గుర్తు చేసినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. తన విజ్ఞప్తి మేరకు అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి ప్రాజెక్టుల్లో తొలి పునాది చేవెళ్లలోనే వేశారని గుర్తు చేశారు.

# 'కాళేశ్వరం'పై సర్కారువి పొంతనలేని లెక్కలు

- గతంలోనూ ప్రాజెక్టుల కోసం ప్రభుత్వాలు అప్పులు చేశాయి
- ప్రాజెక్టులపై చర్చలో మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ విమర్శలు



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరం ప్రాజక్టు కోసం ఖర్చుపెట్టిన నిధులకు సంబంధించి శ్వేతపత్రంలో పేర్కొన్న అంకెలకు, బడ్జెట్ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన అంకెలకు పొంతనలేదని మజ్లిస్ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. నీటిపారుదల రంగంపై 2014 ముందువరకు రూ.1.63 లక్షల కోట్లు చేయగా, 2014 తర్వాత పదేండ్లలో రూ.1.41 లక్షల కోట్లు ఖర్చు చేశారని ఆయన చెప్పారు. శనివారం కాళేశ్వరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల చేసిన సందర్భంగా నీటి పారుదల ప్రాజెక్టులపై జరిగిన చర్చలో అక్బరుద్దీన్ మాట్లాడారు. గత పదేండ్లలో నీటి పారుదల ప్రాజెక్టుల కోసం తీసుకున్న అప్పుల వివరాలు చెప్పారని, అయితే గతంలో కూడా ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందని.. అప్పట్లో ప్రభుత్వం అప్పులు తీసుకున్నదా.. లేదా? అనే విషయం శ్వేతపత్రంలో పేర్కొనలేదని తెలిపారు. కర్ణాటకలో ఆల్మట్టి ప్రాజెక్టు నిర్మాణం తర్వాత కృష్ణా జలాలు భారీగా తగ్గిపోయాయని, రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టులు ఉన్నా నీరు లేవనే వార్తలు వస్తున్నాయని చెప్పారు. కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టులు కట్టడం మంచిదే అయినా నిర్మించిన, నిర్మాణంలో ఉన్న, ప్రతిపాదన దశలో ఉన్న ప్రాజెక్టులకు సరిపడా నీటి లభ్యత ఉన్నదా? అని ప్రశ్నించారు. నీటి లభ్యత ఉండడమే కాకుండా వాటిని పారించేందుకు అవసరమైన విద్యుత్ కూడా చాలా అవసరమని, ఇంత ఖర్చు చేస్తే ఎంత భూమికి సాగునీరు అందించవచ్చనే అంశాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలు జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, పెద్దలను వదిలి చిన్నచిన్న ఉద్యోగులపై చర్చలతో సరిపెట్టవద్దని చెప్పారు. నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంపై సమగ్రంగా చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేయాలని అక్బరుద్దీన్ కోరారు.

### గతంలో ఇరిగేషన్ బాండ్లతో రుణాలు: కడియం



గత ప్రభుత్వాలు అప్పులు చేశాయా.. లేదా? అనే విషయం శ్వేతపత్రంలో పేర్కొనలేదని అక్బరుద్దీన్ ఒవైసీ పేర్కొనడంతో, బీఆర్ఎస్ సభ్యుడు కడియం శ్రీహరి జోక్యం చేసుకుంటూ గతంలో కూడా ప్రభుత్వం ఇరిగేషన్ బాండ్లను జారీచేసి నిధులను సమకూర్చుకున్నట్టు చెప్పారు. ఇవికూడా రుణాలేనని ఆయన పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోక్యం చేసుకుంటూ, గతంలో ఇరిగేషన్ బాండ్లు జారీ చేసినప్పటికీ రుణాలు సేకరించేందుకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయలేదని తెలిపారు. దీనిపై కడియం స్పందిస్తూ, ఎలా తీసుకున్నా అప్పు అప్పే అవుతుందని స్పష్టం చేశారు.

### త్వరలో అఖిలపక్ష సమావేశం: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చించేందుకు త్వరలోనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అక్బరుద్దీన్ ఒవైసీ చెప్పిన అంశాలపై మంత్రి స్పందిస్తూ, కృష్ణాపై ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల సామర్థ్యం 299 టీఎంసీలు కాగా, పనులు కొనసాగుతున్న ప్రాజెక్టుల సామర్థ్యం మరో 225 టీఎంసీలు ఉందని చెప్పారు. నదీపరివాహక ప్రాంతం 68 శాతం మన రాష్ట్రంలో ఉండగా, న్యాయంగా రాష్ట్రానికి 550 టీఎంసీలు రావాల్సి ఉందన్నారు. గ్రావిటీతో నీరు పారే ప్రాజెక్టుల వల్ల నష్టంలేదని, అసాధారణంగా కరెంటు వినియోగమయ్యే భారీ లిఫ్ట్ ఇరిగేషన్‌తోనే నష్టం వాటిల్లుతుందని తెలిపారు.

### మైనర్ ఇరిగేషన్‌పై దృష్టి పెట్టాలి: కూనంనేని



చెరువులు, చిన్న చిన్న లిఫ్ట్‌ల ద్వారా జరిగే మైనర్ ఇరిగేషన్‌పై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని సీపీఐ పక్ష నాయకుడు కూనంనేని సాంబశివరావు సూచించారు. తక్కువ ఖర్చుతో కూడుకున్న మధ్యతరహా ప్రాజెక్టులను చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. పెద్ద ఎత్తున బోరుబావుల ఆధారిత సాగు చేస్తున్నందున భూగర్భజలాలు సరిగ్గా మెయింటెయిన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్న, మధ్యతరహా ప్రాజక్టులతో తక్కువ భారం ఉంటుందని, తద్వారా భూగర్భజలాలు కూడా లభ్యతగా ఉంటాయని చెప్పారు. పోడుభూముల పట్టాలు ఇచ్చినప్పటికీ బోర్లు వేయడానికి అటవీ అధికారులు అభ్యంతరం చెబుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి సమగ్ర వాటర్ ప్లాన్‌ను రూపొందించాలని కూనంనేని సూచించారు.


## బీసీ హామీలన్నీ నెరవేరుస్తాం: పొన్నం



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన మీడియా పాయింట్‌లో ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌తో కలిసి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాలు.. సామాజిక, రాజకీయ, ఉద్యోగ రంగాల్లో ఎదగాలనేది తమ ప్రభుత్వ ఆకాంక్ష అని తెలిపారు. మేము ఎవరికీ వ్యతిరేకం కాదని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే బీసీ కులగణనపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కులగణనతో 100 శాతం ప్రయోజనం జరిగేలా ముందుకుపోతామని చెప్పారు. శుక్రవారం సభలో బీసీ కుల గణనపై ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు ప్రతి ఒక్కరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# నాటి జలయజ్ఞం.. ధనయజ్ఞం

**ఆనాడే నివేదికలో తూర్పారబట్టిన కాగ్.. కాంట్రాక్టు కేటాయింపుల్లో పక్షపాతం బట్టబయలు.. వేలాది కోట్ల అతినీతి జరిగిందని నిర్ధారణ.. దానిని కీర్తిస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు**



హైదరాబాద్, ఫిబ్రవరి17 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో చేపట్టిన జలయజ్ఞం కార్యక్రమాన్ని కాగ్ అనాడు తూర్పారబట్టింది. అది పూర్తిగా ధనయజ్ఞనమేనని తేల్చిపారేసింది. కానీ ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ సర్కారు అదే జలయజ్ఞం ప్రాజెక్టులను, పనులను కీర్తిస్తుండటం కొసమెరుపు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.83 లక్షల కోట్లతో జలయజ్ఞం కింద దాదాపు 74 ప్రాజెక్టుల పనులను చేపట్టింది. ఆయా పనుల్లో వేలాది కోట్ల అవినీతి జరిగిందని కాగ్ ఆనాడే నిర్ధారించింది. తన నివేదికలో వివరాలతో సహా బయటపెట్టింది. జలయజ్ఞం ప్రాజెక్టులకు కేటాయించిన నిధుల్లో దాదాపు 75 శాతం నిధులను కేవలం మట్టి పనులకే వినియోగించారని తేల్చింది. నిర్ణీతకాలంలో పనులను పూర్తిచేయకపోవడం వల్ల ఏకంగా రూ.52 వేల కోట్ల అదనపు భారం పడిందని కాగ్ తన నివేదికలో తేల్చిచెప్పింది. మొత్తంగా ప్రాజెక్టుల్లో కేటాయించిన రూ.1.83 లక్షల కోట్లలో రూ.1.47 లక్షల కోట్లను కేవలం 8 సంస్థలకే కేటాయించిందని కాగ్ వెల్లడించింది.

### ప్రాజెక్టుల నిర్మాణం పేరిట దోపిడీ

ప్రాజెక్టుల డిజైన్లు సిద్ధంగా కాకపోయినా, కేంద్ర ప్రభుత్వ అనుమతులు, భూమి, నిధులు లభ్యత లేకపోయినా ప్రాజెక్టుల నిర్మాణం పేరిట దోపిడీకి తెరలేపారని తప్పుబట్టింది. దోపిడీ కోసం ఈపీసీ అనే కాంట్రాక్టు విధానాన్ని సృష్టించారని దుయ్యబట్టింది. కొన్ని ప్యాకేజీల్లో కాంట్రాక్టర్లకు పెద్ద ఎత్తున ధనలాభం చేకూర్చేందుకు అంచనా వ్యయాలను భారీగా పెంచేశారని, అలా రూ.3129.51 వేల కోట్ల మేర కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చిందని లెక్కలతో సహా బయటపెట్టింది. కాంట్రాక్టర్లు తక్కువ, పనులు ఎక్కువ కావడంతో ఒక్కో కాంట్రాక్టర్‌కు మూడుకంటే ఎక్కువ పనులు అప్పగించారని, నిబంధనలకు విరుద్ధంగా సింగిల్ టెండర్లను కూడా ఆమోదించారని, వాటి విలువే రూ.7,856.11 కోట్లు ఉన్నట్టు వెల్లడించింది. చివరకు కాంట్రాక్టర్లు భరించాల్సిన ఖర్చును కూడా నీటిపారుదల శాఖే భరించిందని, ఎల్లంపల్లి, తోటపల్లి, నెట్టెంపాడు, దేవాదుల తదితర ప్రాజెక్టుల్లో కాంట్రాక్టర్లతోపాటు ట్రాన్స్‌కో, జాతీయ రహదారి సంస్థ, ఆర్అండ్‌బీ తదితర సంస్థలకూ కలిపి రూ.439.78 కోట్లు అదనపు చెల్లింపులు చేశారని, ఆ నగదును కూడా రికవరీ చేయాలని కాగ్ ఆనాడే స్పష్టం చేసింది.

### 52,116 కోట్ల అదనపు భారం

మొత్తంగా 74 ప్రాజెక్టులను పరిశీలించి, శాస్త్రీయంగా టెండర్లు పిలిచి లోపరహితంగా ఒప్పందాలు కుదర్చుకుని సకాలంలో పనులు చేసి ఉంటే కేవలం రూ.91,574 కోట్ల వ్యయంతో పూర్తయ్యేవని తేల్చింది. తీవ్రమైన జాప్యం వల్ల ఆ ఖర్చు ఏకంగా 1,43,690 కోట్లకు పెరిగిందని, దాదాపు 52,116 కోట్ల అదనపు భారం అని, అది వాస్తవ వ్యయంపై 56.91 శాతం అదనమని పేర్కొన్నది. సర్కారు అడ్డగోలు నిర్ణయాలే దీనికి కారణమని కాగ్ నివేదికలో పేర్కంది. ఒప్పందం విలువలో దాదాపు 75 శాతం వరకు అప్రధాన పనులకే ఖర్చయిపోయిందని నిగ్గుతేల్చింది.

### నాడు తప్పులతడక అన్న వైఎస్.. నేడు మెచ్చుకున్న కాంగ్రెస్

జలయజ్ఞంపై కాగ్ విడుదల చేసిన నివేదికను అప్పటి కాంగ్రెస్ సర్కారు తీవ్రంగా తప్పుబట్టింది. ఆ నివేదికకు ఎలాంటి అర్థం లేదని నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. అప్పటి మంత్రులు కూడా నివేదికను తప్పుల తడకగా అభివర్ణించారు. నేడు అదే కాంగ్రెస్ సర్కార్ అదే కాగ్ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇచ్చిన నివేదికను మాత్రం తప్పుపడుతున్నది. ఆ నివేదికను సాకుగా చూపి గత బీఆర్ఎస్ సర్కారును బద్నాం చేసేందుకు పాలకులు యత్నిస్తున్నారు. అదే కాగ్ తప్పుబట్టిన నాటి జలయజ్ఞం ప్రాజెక్టులను, పనులను ఇప్పటి కాంగ్రెస్ నేతలు సమర్థిస్తుండడం గమనార్హం.

**TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH**
(Autonomous Institution of the Department of Atomic Energy, Government of India)
Survey No.36/P, Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad - 500 046 Ph: 040-20203040 Website: www.tifrh.res.in

**Extension of Due Date : Advt No.2024/01**

Candidates may refer to the **Advt No.2024/01** published on 27th January 2024 of recruitment for the post of Project Scientific Officer (B) – 01 (UR). It is informed that the due date for submission of online applications is extended till **26th February 2024**. All other terms and conditions regarding age, qualifications, experience etc will remain same. For details about Advt & application procedure candidates may visit **https://recruitment.tifrh.res.in/applicants/** Administrative Officer

**కళ్యాణమస్తు**
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

**శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో**
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



**వధువు కావలెను**
- ★రెడ్డి:28 Yrs, 5'10", B.Tech, MS, SWE, USA, 140K P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
- ★రెడ్డి:27 Yrs, 5'8", B.Tech, IIT Sr. SWE, Hyd, 60 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
- ★బ్రాహ్మిణ్:30Yrs, 5'10", M.Tech, SWE, Hyd, 11 Lakhs P/A, Well Settled (Only Son) గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
- ★కాపు:28 Yrs, 5'11", M.Tech, SWE, Hyd, 18 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
- ★మున్నూరు కాపు:29 Yrs, 5'9", M.Tech, SWE, Hyd, 20 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229
- ★కమ్మ:27 Yrs, 5'11", BE, Team Leader, Bangalore, 29 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
- ★CASTE NO BAR: 28 Yrs, 5'8", B.Tech, Sr.SWE, Hyd, 23 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
- ★హిందూ మాల:28 Yrs, 5'8", BE, Govt. Emp., Hyd, 2 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
- ★హిందూ–మాదిగ:29 Yrs, 6 Ft, B.Tech, IIT, MBA (NIB), Central Govt. Emp. 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
- ★CASTE NO BAR-(2nd MATCH): 35 Yrs, 5'10", Diploma, Own Business, 30 Lakhs P/A, Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 8985639007

**వరుడు కావలెను**
- ★రెడ్డి:25 Yrs, 5'4", B.Tech, SWE, USA, 200K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
- ★రెడ్డి:24 Yrs, 5'5", MBBS, MD, Doctor, Hyd, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
- ★బ్రాహ్మిణ్:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 7 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
- ★కాపు:28 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 30 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
- ★మున్నూరు కాపు:24 Yrs, 5'3", B.Tech, SWE, Bangalore, 12 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
- ★కమ్మ:26 Yrs, 5'6", B.Tech, SWE, Hyd, 11 Lakhs P/A, Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
- ★CASTE NO BAR:25 Yrs, 5'5", B.Tech, SWE, Hyd, 9 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
- ★హిందు–మాల:26 Yrs, 5'4", B.Tech, SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 7207930999
- ★హిందు–మాదిగ: 25 Yrs, 5'3", MBA, HR, Hyd, 30,000/- P/M గల వధువుకి వరుడు కావలెను. 9701960229
- ★CASTE NO BAR-(IInd Match) 34 Yrs, 5'3", B.Tech, SWE, Hyd, 20 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

**కళ్యాణ వేదికలు**
★T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

**వధువు కావలెను**
★కోమట్ల అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35, M.Sc.,M.Ed., D.Ed ప్రైవేటు లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్తి 36 లక్షలు, నల్లగొండ. సెల్:9121325068

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857